## కుష్టువ్యాధి గ్రస్తులు16మందిని అనుమానితులుగా గుర్తించాం

**పగిడ్యాల, డిశంబరు 5,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో నవంబరు 15నుండి ఈనెల 5వతేదీవరకు కుష్టువ్యాధి గ్రస్తులు ఎవ్వైరా ఉన్నారాఅనీ 3600మందిని సర్వే చేశామనీ పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ 3600మందిలో 16మందిని అనుమానితులుగా గుర్తించామన్నారు. నిర్ధారించేందుకుగాను నందికొటూ ౭రులో నిర్వహిస్తున్న క్యాంపుకు పంపడం జరిగిందనీ వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు.

## అయ్యప్పస్వామి 5వ వార్షికోత్సవం

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణంలోని కోటవీధిలో ఉన్న శివాలయం వద్ద గల అయ్యప్పస్వామి దేవాలయంలో 5వ వార్షికోత్సవాన్ని అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం అయ్యప్ప స్వామి మాలధారణ వేసిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని కోటవీధిలోని శివాలయం నుండి గ్రామ పురవీధుల గుండా పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లారు. అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించి ప్రసాదాలను అందచేశారు.

## జీఓనంబర్ 217ను రద్దు చేయాలి



**మద్దికెర,డిసెంబరు 5,ప్రభాతవార్త :** జీఓనంబర్ 217ను రద్దు చేయాలని మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన దేవనకొండలో టిడిపి నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజన్నయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50శాతంపైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల(బిసి)కు గత మూడున్నరేళ్ల నుండి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. చేతివృత్తులు,కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బిసిల అభివృద్ధి,పురోభివృద్ధి మృగ్యమైపోయిందన్నారు. బిసిలు హక్కుగా పొందాల్సిన సబ్‌ప్లాన్ నిధుల నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు,దగాకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థిక,సామాజిక,రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 56కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. పైగా కార్పొరేషన్,సబ్ ప్లాన్ నిధులు మళ్లించి బిసిలకు అన్యాయం చేశారన్నారు. విద్య,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రద్దు చేసి 10శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు శాసనసభలో తీర్మాణం చేయాలన్నారు. అందుకు ఎంపిలు పార్లమెంట్‌లో కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. దారి మళ్లించిన బిసి సబ్‌ప్లాన్ నిధుల్ని బిసిల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలని జనాభా దామాషా ప్రకారం 56బిసి కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, వార్డుమెంబర్ లక్ష్మీనారాయణ,ఎర్రవల్లి రంగయ్య,మండల కన్వీనర్ ఆవుల పెద్దన్న,మండల కార్యదర్శి పెరవలి రామాంజనేయులు,ఉదయ్,చంద్ర,హరినాథ్ గౌడ్,గోపిలాల్,రమేష్,కృష్ణ,విఠోబా,భాష,ఆంటోని,వర్మ,వులిశేఖర్,బొట్టు శంకర,ఆనంద్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకాలనీలలో మౌళికవసతులు కల్పించాలి - సిపిఐ



**పగిడ్యాల, డిశంబరు 5,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలనీ కోరుతూ సిపిఐ అధ్వర్యంలో సోమవారం పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి మాట్లడుతూ జగనన్న ఇండ్లపథకం పేరుతో సెంటు స్థలం మాత్రమే ఇచ్చారన్నారు. ఇచ్చిన పక్కాఇండ్లను నిర్మించిపేదలకు అందజేస్తామనీ తెలిపారన్నారు. అయితే ఇండ్ల స్థలాలను మంజూరే చేయడం జరిగిందనీ ఇంటి నిర్మాణానికి రూ. 1. 80000లు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తుందనీ అందులో భాగంగా 490 కేజీల కడ్డీలు, 90బ్యాంగుల సీమెంటు ఇసుకస్తున్నారన్నారు. ఇది ఏమాత్రం డబ్బులుసరిపోవడంలేదన్నారు. " రెక్కాడితే గానీ డొక్కాడనీ నిరుపేదలు " నివాస ప్రాంతాల నుండి ఎంతో దూర ప్రాంతంలో ఇంటి స్థలం కేటాయించిన్పటికీ అద్దెలు కట్టలేక సొంత ఇంటి కలనెరవేరుతుందనీ అశతో ఎదురుచూస్తున్నారన్నారు.ప్రభుత్వం పక్కా ఇంటి నిర్మాణానికి రూ. 1.80000లు ఏమాత్రం సరిపోవడంలేదన్నారు. ఇంటినిర్మాణం పూర్తికావడానికి అప్పుదారుల నుండి వడ్డీకి తెచ్చుకోవలసిన పరిస్థితి నెలకొందనీ కావున పట్టణ ప్రాంతాలకు రూ. 7లక్షలు గ్రామీణ ప్రాంతాలకు రూ. 5లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో అలోచించి అదనంగా రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జగనన్న కాలనీలో మౌళిక వసుతులు కల్పించాలనీ సిపిఐ నాయకులు రఘురామమూర్తి కోరారు. అనంతరం గ్రామ రెవెన్యూఅధికారికి వితనిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, వినోద్, ఎఐసియుటి మండల అధ్యక్షులు మజీద్, నాయకులు సోఫిసాహెబ్, మహబూబ్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



**ఆదోని,డిసెంబరు 5,ప్రభాతవార్త :** హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. సోమవారం పిడిఎస్‌యు ఆద్వర్యంలో రాష్ట్ర మహాసభల తీర్మాణంలో భాగంగా వైజిఆర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్నటువంటి సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచుతామని,సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని,సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రజాసంకల్పయాత్రలో జగన్ హామీ ఇచ్చారని నేడు అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టెలు,బెడ్ షీట్లు ఇప్పటిదాకా ఇవ్వలేదన్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యేలు,ఎంపిలు హాస్టల్‌లో బస చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న విజయవాడలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చారి,రాజేష్,అనిల్, ఉమామహేష్,శివ,నరేంద్ర తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు మండల పరిధిలోని హత్తిబెళగల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సుధాకర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో హత్తిబెళగల్ జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-17లో పి రోషన్ 10వ తరగతి,బాలికల విభాగంలో 8వ తరగతి చాందినిలు ఎంపికయ్యారన్నారు. అండర్-14బాలుర విభాగంలో 7వ తరగతి విద్యార్థి కె వరుణ్,బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థిని బి మానసలు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నెల 15న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఉషారాణి,ఆశా గౌతమి,వ్యాయామ ఉపాధ్యాయుడు చినబాబులు అభినందించారు.

## అభివృద్ధిని మరిచిన వైసీపీ ప్రభుత్వం

**కౌతాళం, డిశంబర్05, ప్రభాతవార్త ;** వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచిపోయిందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి సోదరుడు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పల్లెల్లో విస్తృతంగా 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యరకమం క్లస్టర్ ఇన్‌చార్జి అడివప్ప ఆధ్వర్యంలో యూనిట్ ఇన్‌చార్జి చంద్రయ్య, నాగేశ్వరరావు అధ్యక్షతన మండల అధ్యక్షులు, మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, కౌతాళం మండలంలోని రామలింగేశ్వరని దర్శించుకుని మెలిగనూరు, నదిచాగి, కుంబళనూరు గ్రామాల్లో చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రణాళిక ప్రకారం పార్టీ దృష్టికి తెలియజేసి రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విపరీతంగా నిత్యావసర ధరలు పెంచుతూ అన్నివర్గాల నడ్డి విరుస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధిని, రోడ్ల అభివృద్ధిని మరిచిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి సాధ్య పడిందన్నారు. ప్రజలు చంద్రన్న రాజ్యాన్ని కోరుకుంటున్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధప్రధని, రామలింగన్న,

## వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు అలుపెరుగని పోరాటాలు

**- సీనియర్ న్యాయవాది,వాల్మీకి నాయకులు వీరన్ననాయుడు,రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ సభ్యులు గుడిసె కృష్ణమ్మ**

**ఆదోని,డిసెంబరు 5,ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు అలుపెరుగని పోరాటాలు చేస్తామని సీనియర్ న్యాయవాది, వాల్మీకి నాయకులు వీరన్ననాయుడు,రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ సభ్యులు గుడిసె కృష్ణమ్మలు అన్నారు. వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ ఆద్వర్యంలో ఆలూరు నుండి చేపట్టిన హలో వాల్మీకి-చలో ఆదోని పాదయాత్ర సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. ఈ పాదయాత్రకు రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ సభ్యులు గుడిసె కృష్ణమ్మ,సీనియర్ న్యాయవాది,వాల్మీకి సంఘం నాయకులు వీరన్ననాయుడు,వాల్మీకి నాయకులు అరెకల్ రామకృష్ణ, క్రాంతినాయుడులు తమ సంపూర్ణ మద్దతు తెలిపి పట్టణ శివారులోని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ఆర్చ్ వద్ద నుండి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరన్ననాయుడు మాట్లాడుతూ వాల్మీకులు 1956వరకు ఎస్‌టిలుగా ఉన్నారని ఆ తర్వాత కొంతమంది నాయకులు బిసిలుగా మార్చారన్నారు. పార్టీలకు అతీతంగా వాల్మీకులు ఉద్యమాల్లో పాల్గొని ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వాల్మీకులు ఎస్‌టిలుగా ఉన్నారని రాయలసీమ జిల్లాలలో మాత్రం బిసిలుగా ఉన్నారన్నారు. రాయకీయ నాయకులు వాల్మీకులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప వాల్మీకులను ఎస్‌టిలో మాత్రం చేర్చడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వాల్మీకులు తమ ఓటుతో నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. వాల్మీకులు

## త్వరలోనే అంగన్‌వాడి భవన నిర్మాణాలను పూర్తిచేస్తాం

– సిడిపిఓ సఫరున్నీసాబేగం

**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ప్రభుత్వం మంజూరు చేసిన నూతన అంగన్‌వాడి భవన నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామని సిడిపిఓ సఫరున్నీసాబేగం అన్నారు.సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాలింతలకు,పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూమండలంలోని వగరూరు,రాంపురం,మాధవరంలో మూడు మొత్తం ఐదు అంగన్‌వాడి సెంటర్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఒక్కో సెంటర్ నిర్మాణానికి సుమారు రూ.16 లక్షలు మంజూరు చేసిందన్నరు.త్వరలోనే ఈ భవనాల నిర్మాణాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.వీరి వెంట ఏసిడిపిఓ మద్దమ్మ,సూపర్‌వైజర్ నాగలక్ష్మి,అంగన్‌వాడి ఉన్నారు.

## మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరుతు సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో స్తానిక మండల విధ్యాధికారి కార్యాలయం వద ్ద ధర్నా నిర్వహించి యం.ఇ.ఓ.ఫైజున్నీసాబేగంకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, టౌన్ కార్యదర్శి గోపాలక్రిష్ణ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అంధించాలనే పథకం అమలు అవుతున్నదని మంచి లక్ష్యంతో ప్రారంభించినటువంటి ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ లక్ష్యానికి విరుద్ధంగా ఈ పథకాన్ని నీరు కారుస్తున్నాయన్నారు. ఈ పథకంలో 88 వేల మంది కార్మికులు అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారని వారి సమస్యలు పరిష్కారించడంలో ప్రభుత్వాలు చొరవ చూపడంలేదని వారు విమర్శించారు. కార్మికులకు సామాజిక భద్రత, పెన్సన్ లేవన్నారు.కావున ప్రభుత్వాలు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.జయమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్05,ప్రభాతవార్త :** త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామివారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడింది.ప్రతి మంగళవారం రోజున మరియు త్రయోదశి రోజులలో దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది.ఈ పూజాదికాలల్లో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ,పలు ఫలోదకాలతోనూ మల్లికాగుండంలోని శుద్ధ జలంతోను అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామివారికి నూతన వస్త్ర సమర్పణ,విశేషపుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## టిడ్కో గృహాలు పంపిణి చేయాలని మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 5, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో 10 వేల టిడ్కో గృహాలను పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణి చేయకుండా కాలయాపన చేస్తు లబ్దిదారులను మోసం చేస్తుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి నిరసనగా నంద్యాల పట్టణంలో వందాలాది మంది లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయం ముట్టడించారు. ఈఅందోళన సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార వ్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ కార్యదర్శి రంగనాయుడులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టిడ్కో గృహాలు మంజూరు చేసి లబ్దిదారులను ఎంపిక చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తిచేశారు. కానీ లబ్దిదారులకు పంపిణి చేయలేదు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి మూడుసంవత్సరాల కాలం పూర్తిఅయిన లబ్దిదారులకు పంపిణి చేయలేదు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంటు కమిషనరు వెంకటదాసుకు అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, సిసిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఎఐటియుసి అధ్యక్షకార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సతీష్‌నాయుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి కొత్రేష్గౌడ్, కురుగోడు, దేవరాజుగౌడ , చంద్రప్పగౌడ్, పక్కిరయ్య, యల్లప్ప, హనుమంతు, యంకన్న, మహాదేవ, మారుతి, ఈరన్న, ముత్తన్న, లక్కె గోవిందు, మహంతేష , క్రాతికి ఈరన్న, ఎంపీటీసీ అమరేష్, సర్పంచ్ రంగస్వామి, హనుమంతరెడ్డి, మల్లన్నహట్టి సురేష్, మాధవరెడ్డి, కరిని మహానంది, తిప్పలదొడ్డి అంజి, బాబు, మరలి భూషన్నగౌడ్, రామన్నగౌడ్, తిమ్మ, గుడికంబాలి గోపాల్, రేనప్ప, అగసలదిన్న ఎలీషా, ఈరేష్, మారెప్ప, నాగరాజు, చూడి, సన్నప్ప, సురేష్, హాల్వి, కురువ నాగేష్, వడ్డే ఉసేని, మల్లప్పగౌడ్, మౌలా, లింగేష్, వలీ, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు

కూడా రాజకీయ నాయకులకు తొత్తులుగా పని చేయకుండ పార్టీలకు అతీతంగా ఎస్‌టి సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. వాల్మీకులకు ఎలాంటి జీవనాధారం లేదని వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అనంతరం గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ వాల్మీకులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వాల్మీకులను ఎస్‌టి పునరుద్ధరణ చేస్తే అభివృద్ధి చెందుతారన్నారు. ఎంతోమంది వాల్మీకి కుటుంబాలు వలసలు వెళ్తున్నారని తల్లిదండ్రులతో పాటు పిల్లలను కూడా వలసకు తీసుకెళ్లడంతో పిల్లల చదువులు మద్యలోనే ఆగిపోతున్నాయన్నారు. వాల్మీకులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తకుండ ఎస్‌టి సాధన కోసం పోరాడాలన్నారు. ఇందుకు పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు రావాలన్నారు. తదనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి నాయకులు రాజు,వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతినాయుడు,కార్యవర్గ సభ్యులు సాయిప్రసాద్,పెద్దసంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణ వ్యయం రూ.5లక్షలకు పెంచాలి

**దేవనకొండ,డిసెంబరు 5,ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో నిర్మించే ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.1లక్ష80వేల నుండి రూ.5లక్షలకు పెంచి ఇవ్వాలని,టిడ్కో గృహ లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను స్వాధీన పరచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి సభ్యులు కె మద్దిలేటిశెట్టి,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సారావులు డిమాండ్ చేశారు. సోమవారం దేవనకొండలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ ఆద్వర్యంలో జగనన్న కాలనీలను సందర్శించి లబ్దిదారులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి జగనన్న కాలనీల పేరుతో ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి రాష్ట్రప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1లక్ష80వేలు ఇవ్వాలని నిర్ణయించిందని అది ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఒక సెంటు స్థలం ఇవ్వడంతో నివాసం ఉండేందుకు సరిపోదని కావున పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్,తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదపాయాలు ఇప్పటివరకు కల్పించలేదని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మితమైన టిడ్కో గృహాలను లబ్దిదారులకు స్వాధీన పరచకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని మండిపడ్డారు. తక్షణమే టిడ్కో గృహ సముదాయాలకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే జగనన్న లబ్దిదారులతో కలిసి భవిష్యత్తు కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బజారి,రాము,సుల్తాన్,భాస్కర్,రామాంజనేయులు,అశ్వత్థామ, రశీద్,రాణి,రూప, నరసమ్మ,జానకి,నాగరాజు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్‌టిలుగా చేసే పార్టీలకే బోయల మద్దతు

**- వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్**



**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో వాల్మీకులను ఎస్‌టిలుగా చేసే పార్టీలకే బోయల మద్దతు ఉంటుందని వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ అన్నారు. సోమవారం పట్టణంలో వాల్మీకి ఆరాధ్యదైవం మహర్షి వాల్మీకి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు 30కి.మీ మేర వాల్మీకి నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేశాక వైకాపా ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచి పార్లమెంట్‌లో బిల్లు అమలయ్యేలా చూడాలన్నారు. వీరి పాదయాత్రకు ఆదోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతినాయుడు,కార్యవర్గ సభ్యులు సాయిప్రసాద్,నాయకులు సురేంద్ర,నెట్టెప్ప,ఎల్లార్తి మాజీ సర్పంచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు విడుదల చేయాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 5, ప్రభాతవార్తః**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికసంఘ పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిసెంబరు 7న ఎస్టీయు అధ్వర్యంలో కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్‌లు స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు గత సంవత్సరం నుంచి జడ్పి పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ చెల్లింపులు, సరెండర్ లీవ్‌లు, మెడికల్ బిల్లులు మంజూరు కావడం లేదని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్టీయు జిల్లాశాఖ అధ్వర్యంలో జరిగే ధరా ్న కార్యక్రమంలో ఎస్టీయు శ్రేణులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోవిందు, నాగరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో కర్నూలు రాయలసీమ గర్జన విజయవంతం




**బనగానపల్లె,డిసెంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు,జేఏసీ నాయకులు,న్యాయవాదులు,నియోజకవర్గ ప్రజలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపు మేరకు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణంలో రాయలసీమ గర్జనకు ఏర్పాటుచేసిన వాహనాల్లో చలో కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కాన్వాయ్ 50 బస్సులు,300 కార్లతో రాయలసీమ గర్జనకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా కర్నూలులోని ఎస్టీబీసీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన గర్జన సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహాశీల్దర్ కార్యలయం ముట్టడిచేసిన సిపిఐ నాయకులు

**ఎమ్మిగనూరుక్రైం. డిసెంబర్05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని జగనన్న స్మార్ట్ సిటీ కాలనీలో పేదలకు నిర్మిస్తున్న గృహాలకు ప్రభుత్వం ఇస్తున్న రూ 1,80000 సరిపోవని వారికి రూ 5లక్షలు ఇవ్వాలని సిపిఐ నాయకులు పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. సోమవారం సోమప్ప సర్కిల్ నుండి ర్యాలిగా తహాశీల్దర్ కార్యలయంకు చేరుకోని ముట్టడి చేశారు.ఈసందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ రా ష్ట్రంలో నిర్మించిన టిడ్కో గృహాలు తక్షణమే లబ్దిదారులకు పంఫిణి చేయాలని అలగే జగనన్న స్మార్ట్ గృహాలకు 1,80000 ఇస్తున్న వారకి ఇంటి చేస్‌మెంట్‌కు కూడా సరిపోవని వారికి ఇచ్చే మొత్తంలో ఇంకా పెంచి 5లక్షలు వరకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రెవిన్యూఅధికారులకు వినితి పత్రని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సత్యన్న, రాజీవ్ తదితరులు పాల్గోన్నారు.

## రాయలసీమ గర్జన సభకు బయలుదేరిన లలితామధుసూదనశర్మ

**ఆదోనిటౌన్, డిశంబర్05, ప్రభాతవార్త ;** కర్నూలులో చేపట్టిన రాయలసీమ గర్జన సభకు వైసీపీ నాయకురాలు, నాయకులు లలితామధుసూదనశర్మ పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాయలసీమ అభివృద్ధికి, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడమే కాకుండా శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్షను రాష్ట్ర, దేశ నాయకులకు, ప్రజలకు తెలిసేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న కర్నూలుకు న్యాయ రాజధాని నిర్ణయానికి అనుకూలంగా వైఎస్సార్సీపీ ఏపట్టిన రాయలసీమ గర్జన కార్యక్రమంలో పాల్గొనాలని ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదోని వైసీపీ యువనేత జయమనోజ్‌రెడ్డి నాయకత్వంలో అమరావతినగర్ కౌన్సిలర్ వెల్లాల లలితామధుసూదనశర్మతో కలిసి 50 మంది యువకులతో కర్నూలుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురులు రవి, అబ్రహం, అగ్గి రాముడు, తిక్కన్న, మధు, హనుమంతు, నాగరాజు, లక్ష్మీకాంతు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 5వ అంతర్జాతీయ గార్మెంట్ ప్రదర్శన

**ఆదోనిలీగల్, డిశంబర్05, ప్రభాతవార్త ;** డిశంబర్ 5న మహారాష్ట్ర సోలాపూర్‌లోని గార్మెంట్ ఉత్పాదక సంఘం తరపున 5వ అంతర్జాతీయ గార్మెంట్, యూనిఫాం దుస్తులు ప్రదర్శణ ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్పాదక సంఘం డైరెక్టర్ సతీష్‌పవర్ తెలియజేశారు. సోమవారం ఆదోనిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మరియు పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు 7న ప్రదర్శనను ్రఆరంభించనున్నారన్నారు. ప్రదర్శన టీజర్‌ను సోలాపూర్‌లో నవంబర్ 19న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆవిష్కరించారన్నారు. పాఠశాల యూనిఫాంతో పాటు పలు పరిశ్రమలు, హోటల్స్‌లలో వినియోగించే డ్రెస్ కోడ్‌ల నమూనాలో రెడీమేడ్ దుస్తులు, ఫ్యాన్సీ దుస్తులు, పాఠశాలలకు సంబంధించిన బ్యాగులు, బెల్టు, టై, తదితర వస్తువులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయన్నారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారం చేసే వర్తకులు పెద్ద సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. సోలాపూర్‌లో రెండు ప్రదర్శనలకు, బెంగళూరు, ముంబాయిలో నిర్వహించిన మూడు, నాలుగు ్రదర్శనలకు మంచి స్పందన లభించిందన్నారు. ప్రదర్శనలమూలంగా సోలాపూర్ గార్మెంట్ దుస్తులకు దేశ విదేశాల్లో మంచి డిమాండ్ పెరిగిందన్నారు. పరిశ్రమ అంచలంచెలుగా వృద్ధి చెందిన పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని సతీష్ వివరించారు.

## ఫార్మా రంగంలో విదేశీ ఉద్యోగాలకు విస్తృత అవకాశాలు ; డా.లీలా ప్రభాకర్

**పాణ్యం, డిశంబర్05, ప్రభాతవార్త ;** భారత ఫార్మాస్యూటికల్ రంగం నియామకాల పరంగా అంతర్జాతీయ స్థాయిలో టాప్ రి క్రూటర్‌గా ఉన్నా విదేశాల్లో కూడా ఫార్మా రంగంలో విస్తృత ఉద్యోగం అవకాశాలు ఉన్నాయని ప్రో.డా.లీలా ప్రభాకర్ అన్నారు. శాంతిరామ్ ఫార్మసీ కళాశాలలో కెరీర్ ఫార్మసీపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం బీఫార్మసీ, ఎం.ఫార్మసీ వంటి ప్యూర్ ఫార్మసీ విభాగాలే గాకుండా బీయస్సీ(కెమిస్ట్రీ), ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) చేసిన వారికి సైతం ఈ రంగంలో అవకాశాలు లభిస్తున్నాయన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు ఫార్మా సంస్థలు తమ కార్యకలాపాలను ఇతర ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని, అందువల్ల తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్రలో కూడా ఫార్మా ఉద్యోగాలకు డిమాండ్ ఉందని, ఆకర్షణీయమైన వేతనాలు, ఆయాకంపెనీలు ఆఫర్ చేస్తున్నాయన్నారు. ఇంకా విదేశాల్లో ఉన్నత హోదాలో ఉద్యోగాలు అందుకోవాలంటే పీజీ స్థాయి కోర్సులో పూర్తి చేయడం మేలన్నారు. అలాగే బీఫార్మసీ విద్యార్థులు మొదటి నుంచే సబ్జెక్ట్ నైపుణ్యాలు పెంచుకుని, అప్లిఏషన్ స్కిల్స్, ప్రాక్టికల్ ఒరియేంటేషన్తఓ ముందుకు సాగితే విదేశాల్లో కూడా ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. విదేశాల్లోని క్లినికల్ రీసెర్చ్ సంస్థలు కూడా పీహెచ్‌డీ అభ్యర్థులకు ఆహ్వానం పలుకుతున్నాయన్నారు.

## నేడు కాశిరెడ్డి నాయన 27వ అరాదన ఉత్సవాలు - రాతిదూత ప్రదర్శణ

**కోవెలకుంట్ల,డిశంబరు 5,ప్రభాతవార్త :** సంజామల మండలంలోని ముక్కమల్ల గ్రామం అల్వకొండ క్రాస్‌రోడ్డువద్ద ఉన్న కాశిరెడ్డి నాయన అశ్రమంలో నాయన 27వ అరాదన ఉత ్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పోచా వెంకటరామిరెడ్డి ,శీలారెడ్డిలు చెప్పారు. అరాదన కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతము చేయాలని కోరారు.అలాగే అరాదనను పురస్కరించకుని వృషభరాజుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై 7న కలెక్టరేట్ ముందు ధర్నా

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఈ నెల 7న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు ఉపాధ్యాయులతో కలిసి గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఎలాంటి పురోగతి లేదని పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.1850కోట్లకు పైబడి ఉందన్నారు. తమ నెలసరి జీతాల నుండి ఉద్యోగులు పొదుపు చేసుకున్న పిఎఫ్,ఏపి జిఎల్ఐ నుండి వివాహ, వైద్య,కుటుంబ గృహ నిర్మాణ ఖర్చులకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నెలల తరబడి జాప్యం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు యూసుఫ్,నాగరాజు,వీరన్న,ఉరుకుందప్ప, మురళీధర్, గోవిందప్ప,సురేంద్ర,రామకృష్ణ,నాగరాజు, మంజులమ్మ,జయమ్మ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

